# ప్రేమకధ

## సవిత



ఎరుపు, పసుపు కలిసినరంగుల్ని రకరకాలుగా మార్చుకుంటున్నాయి మేఘాలు. ఒక రంగావులు పు తిరిగిన పడవ తాలూకు తెరచాప తెల్లని మబ్బులాగా అనుతోంది. ఎవరో గిలిగింతలు పెట్టుతున్నట్లు గోదావరి చిన్న అలలతో కులుకుతూంది. తెల్లటి నురుగుతో చిరునవ్వులు ఒలకబోస్తూ.

ఏటివడ్డు తోటలో మకాం వేసిన మిత్రవంటకానికి ఇవేవీ వంటపట్టటం లేదు. తోటవతల కాలువ దగ్గర ఉన్న గోరం పోతున్న పిల్లరంగులు వాళ్ళ కళ్ళల్లో మెరుస్తున్నాయి. రావు ఏదో చెప్పుకుంటూ చెబుతున్నాడు, మిగతావాళ్ళుకూడా చాలా తేలిగ్గా మాటల్ని వదులుతూ, ఏమైనా సంతోషిస్తున్నారు. వరుసలో తొలుస్తున్న పెంకుటి ఓందెల్ని వయ్యారంగా ఎత్తుకుని నడుస్తూ, మధ్యమధ్య వాలుచూపుల కొరడాలతో ఝళిపిస్తున్న ఆ పల్లెటూరి అమ్మాయిలే వాళ్ళ కేరింతల కాధారం అనడంలో సందేహం లేదు.

చిల్లుపడ్డ బిందెలా వాగుతున్న రావు, వాక్యం మధ్యలో త్రుంచేసి, మాట లేకుండా ఆగిపోయాడు. అలా ఆగిపోవడానికి చుట్టూవున్నవాళ్ళంతా అంతకుముందే నవ్వు నాపేసి, తపరది ఏమీ లేకుండా ఒకవైపే చూస్తూ మార్పులేపోవటం ఒక కారణం, రెండు రాధ.

రాధ పైనుంచి బిందె చంకనబెట్టి, ఆరేళ్ళ చెల్లాయి తోడురాగా, తమాషాగా నడుస్తూ వస్తోంది. ఆ వేసంకాలంలో కాలువ ఎండిపోతుంది వూరంతా ఆ చెరువునుండె నీళ్ళు తీసుకెళ్ళాలి. వాలుకళ్ళు, ముఖంమీదపడే ముంగురులు, కోసు ముక్కు, చిన్న నోరు, ముదురురంగు లంగా, పూల కండువా, రాధ అచ్చంగా గీసిన బొమ్మలా మాదిరివుంటూంది.

"ఆ అమ్మాయి పాడితే లతామంగేష్కర్ ఓంచిపోతుందోయ్!" అన్నాడు విస్సి, ఆమె నీళ్ళు తీసుకుని కనుచూపుమేర దాటి వెళ్ళిపోయాక

మిగిలినవాళ్ళంతా అతనివంక ఆయాసంగా చూశారు.

"ఆమె ఒక అజంతా సుందరి. పాట ఎందుకోయ్, మూగదైనా ఫర్వాలేదు" శర్మ కాసేపటికి నెమ్మదిగా అన్నాడు.

"మా చెల్లాయితో కబుర్లు చెప్తూండగా చూశాను, భలే మాటకారి!" మూర్తి చెప్పాడు.

"వోయ్! ఆగండోయ్! కొంపతీసి మీరెవరైనా ప్రేమిస్తున్నారేమిటామెని ?" రావు ఖంగారుగా అడిగాడు.

"ఏం, ప్రేమిస్తే! నీ స్వంత సొత్తులా మాట్లాడతావేం? " ఆచారి అడ్డుతగిలాడు.

అక్కడికి అందరికీతనలానహా అందరూ ఆమెనే ప్రేమిస్తున్నట్లు స్పష్టమై పోయింది

రాధ ఆ వూరు కొత్తగా వచ్చిన సమాజ వికాసం తాలూకు ఆఫీసరుగారి అమ్మాయి. రకరకాలచోట్లనుండీ సెలవలమూలాన వూరికి తిరిగి వచ్చిన చిన్నప్పటి స్నేహితులు ఐదుగురూ, ఒక సుప్రభాతాన అప్రీకాలాంటి తమ పల్లెటూర్లో ఒక మేరీలిన్‌మన్రో వెలిసినట్లు గుర్తించి, ఆ యు ప్రధనస్సుల పైనుంచి ఆకాశవు టెనుకతిన్నెలలో నడిచి వెళ్ళిపోతున్నట్లూహించుకున్నారు, ఎవరికి వారు. ఆమెపేరు రాధ అని తెలుసుకున్నాక, తమ తమ కలల్లో బృందావనాన్నీ, నెమలిపింఛాన్నీ, వేణుగానాన్నీ, యమునలో నౌకావిహారాల్ని సృష్టించుకున్నారు మిత్రులంతా.

ఒకరోజు ప్రొద్దున్నే 'క్లబ్' కేసి వెళ్తున్న రావు కిటికీ ఫ్రేంలోంచి 'బస్ట్' వరకు కనబడిన సజీవఫోటోనిచూసి, "వోహో వూర్వసీ! అనుకుని వెనక్కు తిరిగి నాలుగడుగులు వేశాడు. తిరిగి చూడాలనే సదుద్దేశ్యంతో. ఆ మధ్యాహ్నం అప్పుడే నిద్రలేచి లేచిన విస్సి కళ్ళు తెరిచేసరికి ప్రక్క ఇంటిలోంచి లోకాస్వంతని చెరుకుపానకంలో ముంచెత్తే మధురగానలహరిని అనుభవించి, "ఎవరీ లతామంగేష్కర్!" అని కళ్ళు నులుముకుని, ఆశ్చర్యపోయాడు. మరోరోజు సాయంకాలం పొలం నుంచి ఇంటికి తిరిగివచ్చిన మూర్తికి ఇంట్లోంచి తన చెల్లెలు మరొకరు కలిసి యుగళంగా నవ్వుతున్న కిలకిలలు, పకపకలు వినేసరికి, సాధారణంగా స్తబ్దుగావుండే తన చెల్లెల్ని యింతగా నవ్వించగలిగిన "అరుణ'ఎవరై వుంటుంది చెప్మా" అనే ధర్మసందేహం కలిగింది. యించుమించు యివే కారణాలకి శర్మ, ఆచారి, కూడా కాస్త, కూస్తా రాధని తమచుట్టూ, తమలోనూ ప్రతిష్టించుకున్నారు. ప్రతిఏడూామల్లే యీ ఏడు ఎంత త్వరగా వూరువదలి బైటపడదామా అనే బెంగ లేకుండా పోయింది. పైగా వెధవ కాలేజీలని ఎరో తెలపాలుమూసిపారేస్తే నేం, అనికూడా అనిపించింది.


"ఆ అమ్మాయినేవడు పెండ్లాడుతాడో గాని చాలాఅదృష్టవంతుడై వుండాలిరా!" అన్నాడు విస్సి, బిక్కముఖం పెట్టి. అతని దోరణిలో అంత అదృష్టం మనలో ఎవరికీ లేదనే నిరాశ కనబడుతూంది.

"అంత అదృష్టం మనలో ఎవడికి రాసిపెట్టుందోనో!" మూర్తి తనే 'ఎక్స్' అన్నట్లు ఆశ వెలిబుచ్చాడు.

అతని విశ్వాసం. నమ్మకంచూస్తే మిగిలినవాళ్ళకి ఆశ్చర్యం. కొద్దిపాటి అసూయ కూడా కలిగాయి.

'ఒరేయ్, మనకి మనస్సులో గుద్దులాట ఎందుకుగాని, ఎవరి మటుకు వారు హృదయం విప్పి చెప్పుకుందాంరా!" అన్నాడు శర్మ. శర్మ యీమధ్య కథలు వ్రాస్తున్నాడని వినికిడి. అందుకే మాట్లాడేటప్పుడుకూడా కొంచెం కలిందోరణి కనబరుస్తూంటాడు.

'ఇందులో దాపరిక మేముందోయ్! మనందరికీ ఆఅమ్మాయినేకట్టుకోవాలని వుంటేమాత్రం ఆమె ద్రౌపతి కాలేదుగా! ఆమె ఎవర్నో ఒకర్ని ఎన్నుకోవాలి. లేదా మనమే స్నేహధర్మం పాటించి, మనలోనే ఒకర్ని ఎన్నుకుని అతని ఆశయసిద్ధి కోసం పాటుపడాలి — లా చదువుతున్న రావు ముందుదారి చూపెట్టాడు, కొంచెం తెలివి సుతయోగించి.



''ఏమిటోయ్! రాజకీయాలు తీసుకొస్తావు! యిదేం రాజ్యతంత్రం అనుకున్నావేమిటి? ప్రజాస్వామ్య సిద్ధాంతం ప్రకారం వోటింగు తీసుకోవడానికి? ప్రేమా, మరోటా!'' — ఆచారి.

''ప్రేమ అనిచెప్పి బెదిరిస్తావేమిటోయ్! ప్రేమకోసమని యిప్పుడు మన మందరం తలలు బద్దలుకొట్టుకోవాలా? చిన్నప్పట్నుంచీ, గోళీల ఆటదగ్గర్నుంచి స్నేహితులం కదా! ఆమాత్రం సఖ్యత లేకపోతే ఎలా!'' — మూర్తి.

''అసలు స్నేహమే అక్కర్లేదోయ్! లోకంలో సమస్యల పరిష్కారానికి రెండు మార్గాలు, ఒకటి సహకారం, రెండు పోరాటం. పోరాటమనేది ఆటవికయుగపు లక్షణంగా నవీనజాతులన్నీ తిరస్కరించాయి. సంస్కారమున్న ప్రతివ్యక్తీ, సాధ్యమైన ప్రతిచోటా సహకారంతో, సఖ్యతతో తనవెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలి. అందులోనూ మన బాధ్యత ఎక్కువ.'' రావు తనకి కొంచెం బలం చేకూరికి పుంజుకుని ఉపన్యసించాడు.

''అలా అను బాగుంది. సహకారమంటే వేరు, నువ్వుమొదట్లో చెప్పిన ఓటింగు పద్ధతి వేరు. మనలో మనం సహకరించి, ఆమె మనని దాటి మరొకడెవడ్నీ పెళ్లాడకుండా చూడాలి. ఆమె మనలో ఎవర్ని పెళ్లాడాలి అనే విషయం మీద పూర్తి అధికారం ఆమెకే ఉండాలి. పెళ్లయిపోయాక, యింకమనలో మనం కొట్లాడుకోకూడదు. కాకపోయినా, యిన్నాళ్ల తర్వాత 'యిప్పుడొక చిన్నవిషయం కోసం తగువులు పెట్టుకుంటామా ?'' —శర్మ.

''హోరి, పిచ్చివాళ్లలారా! మీకేమన్నా మతులు పోతున్నాయిరా! ప్రేమ అంటే యిదేం పాలంపని అనుకున్నారురా, సహకారమో అని ఏడవడానికి!'' ఆచారి గోలెత్తాడు.

''ప్రేమ ఆత్మ సంబంధించినది. భౌతికమైన వాటికి మీరు చెప్పినవన్నీ సరిపడుతాయి గాని, ఆత్మసంబంధమైన వాటికి సహకారాలూ, ఎన్నికలూ చెల్లవు. ఎవరిమటుకు వారు స్వంతంగా అన్వేషించాల్సిందే!''—విస్సి.

''ఏడిశావులేవోయ్! బుల్లినాయనకి ఆత్మ అఘోరిస్తోందిట 'రాధని పెళ్లిచేసుకో!' అని నువ్వా ప్రేమేదో ఆత్మలోనే ఏడ్చిమూలకూర్చోపెడవదుల్తుంది''

అందరూ గొల్లుమన్నారు, విస్సితోసహా.

''అదికాదురా! పుట్టిన ప్రతి మానవుడికీ తిండి, ఒట్టా, యిల్లూ ఎలా ప్రాథమిక అవసరాలో, అల్లాగే ప్రేమకూడా ఒక ఖచ్చితమైన అవసరమనుకో. యిది వ్యక్తికి సంబంధించినది. నువ్వు యింతే తిండితిను, లేకపోతే యింతే ఒట్టకట్టుకో' అని ఎలా శాసించలేవో, అలాగే యీమెనే ప్రేమించు, యింతవరకే ప్రేమించు అనడం కూడా తప్పే. మూకగా ప్రేమిద్దాం అంటారేమిటి ?'' ఆచారి శాంతంగా వచ్చచెప్పటానికి ప్రయత్నించాడు.

''ఒరేయ్, నువ్వూరికే ఖంగారు పడిపోకు. ఎవరూ నీమీద ఏదీరుద్దడం లేదు, బలవంతాన. నేను చెప్పేదేమంటే, మనం అంతా పాతస్నేహితులం కాబట్టి, యింతకి పైనకూడా స్నేహితులుగా ఉండదల్చుకున్నాం గాబట్టి, ఒక ఒడంబడికకి పూర్తిగా మనందరి స్వంతయిష్టంపైన రావాలంటున్నాను. యిందులో ఎవరిపైన ఏవిధమైన ఒత్తిడిలేదు. ఉన్నపళంగా, ఆమె మనలో ఎవడ్నీ కాకుండా మరోడిని పెళ్లాడే అవకాశం వుందిగదా! అటువంటప్పుడు మనం అందరం కలిసి పనిచేసి, మనలోనే ఎవడో ఒకడు తన కోరిక సఫలమయేట్టు చేసుకునేటందుకు సహాయపడ్డామంటే, మనకంతకన్నా కావలసిందేమిటి ?'

''అక్కడే చిక్కు. మనలోనే ఎవడో ఒకడు ఆమెని పెళ్లాడ్డం హర్షనీయమే. అయితే, యిలా గుంపుగా ఆమె ముందునిలబడి, 'ఎవరు కావాలి' అని స్వయంవరం చాటింపించేకన్న, మనం ఒక్కొక్కరం కృషిచేస్తే ఫలితం ఎక్కువుంటుందంటాను'' విస్సి, రావుని ఖండించి, అసలు తగువుని తేటతెల్లం చేశాడు సూక్ష్మంగా.

''మరీ అంత అడ్డంగా మాట్లాడకురా. అందరం గుంపుగా వెళ్లకుండా, క్యూలో వెళ్ళ

ఏంటాళ్ళు. అంతేనా! అసలు గుంపుగా జంటా పట్టుకు బయల్దేరమని ఎవడు చెప్పాడు! ఒక అమ్మాయిని పెళ్లిచేసుకోవాలంటే, ఆమెదారి కడ్డంగా నిలబడి 'పెళ్లాడతావా, ఛస్తావా!' అని నిక్కదీయడమేనా మార్గం! అష్టగొడవలున్నాయి యివన్నీ వదిలేసి, ఏమిటో దండయాత్ర చేయబోతున్నట్టు చెబుతావేం ?"—శర్మ, మూర్తి కలిసి రావుని విడివిడిగాను, సంయుక్తంగాను బలపర్చారు.

"వాడుకాదు, అడ్డంగా మాట్లాడుతున్నది మీరు" ఆచారి తన పక్షానికి కలుగుతున్న ఓటమిని సహించలేక ఉక్రోషంగా అన్నాడు. "అసలీ సహకారమనే వంకతో చివరికి జరిగేది నియంతృత్వమే. వ్యక్తి స్వేచ్ఛని—ముఖ్యంగా ప్రేమించడం లాంటి పూర్తిగా వ్యక్తిగతమైన విషయంలో—చంపేసి మీరు సాధించేదేముండదూ... ఆమె కనబడుతుంది. ఎక్కడో పలకరిస్తాం. మాట్లాడుతుంది. ఆమాటల్లో మనల్ని ఆమె, ఆమెని మనం అర్థం చేసుకోగలగాలి. ఆతర్వాత ఆమె సఖ్యానికి అంగీకరించేలా చేసుకోవాలి ఆ అంగీకారం, సఖ్యత, ప్రణయంగా ప్రేమగా మారితే, మన అభిప్రాయాలు ఆమెలో కూడా నాటుకునేలా చేయగలిగితే ఆఖరి విషయం పెళ్లి. అంతేగాని, యీ గొడవ అంతా గట్టునపెట్టి మేం మూకగా ప్రేమయాత్ర సాగిస్తాం అనడానికి యిదేమన్నా భూదానంకోసం పాదయాత్ర, అనుకున్నార్రా"

"ఒరేయ్!" నవ్వుతూ అన్నాడు రావు, "నువ్వెంత డాక్టరీ వెలగబెడుతున్నా,ఇది ఇండియా అనీ, ఇరవై శతాబ్దం ఉత్తరార్థం రెండోదశాబ్దపు తొలిరోజుల్లో మనమున్నామనీ మర్చిపోకురా. కొంపదీసి, ఏపుంత రేవులోనో, తాటితోపు చాటునో ఆమె నేమన్నా కదిలించావంటే ఆ తర్వాత నువ్వు హాస్పిటల్లో జేరడం, మీనాన్న మరింక యీవూరిలో తలెత్తుకోలేక పోవడం మాకందరికీ కూడా అపఖ్యాతి—యిన్ని జరుగుతాయి. నువ్వు మాట్లాడే ప్రేమంతా కథల పుస్తకాల్లో సినిమాల్లో వల్లెవేసే బాపతు. నువ్వా అవాస్తవిక జ్ఞానాన్ని, వాస్తవంలోకి తర్జుమా చేయబోయావంటే 'నీ అనాటమీ' అంతా మారిపోతుంది తరువాత నీ యిష్టం.

"వూరుకోవోయ్! ఏదోమాట వరసకంటే దానికి పెద్దవిపరీతార్థం తీస్తావేం ? ఆమె చేత చెంపకాయలు, వాళ్లనాన్నచేత పోలీసు రిపోర్టులు ముట్టజెప్పించుకునేలాగ చేస్తావేమిటి ?అయినా అసలు నువ్వు, నీముఠాని తీసుకుని సాగించే ముట్టడి కీలకాలేమిటో చెబ్దా, చూద్దాం"

"అలా అడిగావు బాగుంది. అసలు నువ్వడక్కుండానే చెప్పేద్దామనుకొన్నాను. అసలు పెళ్లి ప్రోసెస్ ఎలాజరుగుతుందో తెలుసా? ప్రొద్దున్నే మొగం కడుక్కుని నువ్వెళ్లి వాళ్లింటి అరుగు మీద బైఠాయించి, నిద్రమంచం మీంచిలేచి ఆయన బైటికి రాగానే, 'సార్, మీ అమ్మాయిని నేను ప్రేమించాను. నాకిచ్చేయంటూ విదురెళ్లావంటే, 'వీడెవడో బిగాడు వెధవలా ఉన్నాడే' అని ఆయన 'మార్షల్' ని పిలిచి గేటుబయటికి గెంతిస్తాడు. అలా కాకుండా సాధారణంగా ఏం జరుగుతుందో అదే మన విషయంలోనూ జరగాలి. అంటే ఆయనే మనలో ఎవడో ఒకడ్నిచూసి "హారి! వీడెవడో దేవాంతకుడిలా ఉన్నాడే, వీడు మన అల్లుడవుతే బాగుణ్ణు' అనుకునేలాగ మనం ప్రవర్తించాలి. అందుకు కొన్ని మార్గాలున్నాయి. సమిష్టిగా మనం అనుసరించామంటే తప్పదు రాధ మనదై, అంటే మనలో ఒకడిదై వూరుకొంటుంది.

"నేను చెప్పిందెలా వాస్తవికం అన్నావు. ఇప్పుడు నువ్వు చెప్పింది అంతకన్నా లక్షా తొంభై రెట్లు అవాస్తవం. ఏమిటి నువ్వుచెప్పే సమిష్టిమార్గాలు. మనం అయిదుగురం కలిసి తుప్పలన్నీ కొట్టేసి దారి చేస్తే లేకపోతే ఏటిగట్టు ఒక్కడుగు ఎక్కువచేస్తే అంతమాత్రానికి ఆయన వూహలు ఇద్దైపోయి కూతుర్నిచ్చి పెళ్ళి చేసేస్తాడ్రా!మహా అయితే 'భేష్ అబ్బాయిలూ బాగా కష్టపడుతున్నారు, ఇలాగే మరికొంత కాలం భారతదేశ సేవ చేశారంటే ముందు ముందు బాగా అభివృద్ధిలోకి వస్తారు' అని వీపు చరుస్తాడు. యింకొంచెం బతిమలాడితే మనకండ పుష్టికి, కాయ కష్టానికీ వో యోగ్యతాపత్రం తలోటీ వ్రాసిచ్చి పొండంటాడు. అంతేగాని, అంతకుమించి ఏదో జరుగుతుందనుకోవడం మీ బుద్రశూన్యత్వాన్నిమాత్రమే తెలుపుతుంది". ఆచారి కొంచెం కసిగా అన్నాడు.

"నీ బుద్రశూన్యత్వానికిదే ప్రబల నిదర్శం మొదట. నిన్ను పంచయెగగట్టి తట్టలు మోయమని ఎవడు చెప్పాడు! నువ్వు చదువుతున్న దేమిటి? మెడిసిన్ ఆఖరు ఏడాది, ఇంజక్షను పొడవడం తెలుసా! ఏం ఉచితంగా వూరందరికి గవర్నమెంటు సప్లైచేసినయూంటీ మలేరియాయో,మరోటో పొడిచి పారేయలేవూ! నీ యాక్టివిటీ అంతా సమాజ వికాసంక్రిందకే తప్పకుండావచ్చేస్తుంది కదా. యింకరావుగాడు మూడేళ్ళ హానర్సు, యేడాదినుంచీ లా చదివాడా! పుష్కలంగా వాగుతాడు, మైక్కూడా అక్కర్లేదు. లంకల్లో మాలపాలెంకీ వెళ్ళి సమాజవికాశమంటే ఏమిటో ఉమ్మడికృషివల్ల ప్రయోజనాలేమిటో అంతా ఉపన్యాసాలద్వారా ప్రచారం చేస్తాడు. మూర్తి అయినట్టయినా సివిల్ఇంజనీరింగు నాలుగేళ్ళు చదివాక గ్రామపాఠశాలకో, లేక గ్రామ చావడి ప్లానుగీసి ఎస్టిమేట్లు తయారు చెయ్యలేడా! రోడ్లువేయడం కూడా తెలిసి ఉండాలా! యీ డిపార్టుమెంటులో జేరితే యీపాటికి జె. యి. అయి ఉండేవాడుగా. యీ విస్సిగాడికీ, ఏఉద్యోగం దొరకదు. వీడు అరంగుళం దళసరిని కళ్ళజోడు తగిలించి ఏణ్ణర్ధంనుంచి 'గామారేస్' గురించి రిసెర్చి చేస్తూంటే, సమాజ వికాసానికి ప్రయోజనం! మహా అయితే, వూళ్లో పిల్లలందర్నీ జేరేసి ఉచితంగా చదువు చెప్పగలడు. అంతకన్నా యింకేం లేదు." శర్మ మనిషి మనిషి చొప్పున పనులన్నీ కేటాయించాడు.

"మరి నీ గొడవేదో చెప్పు, ఇంతదాకా వచ్చాక యింకా సందేహ మేల? కథలు వ్రాసి పంచిపెడతావా? లేక రంగుల బొమ్మలు గీసి చూపిస్తావా?

"సమాజ వికాస ప్రచారానికి ఉపన్యాసా లివ్వడమే చాలదురా! అవసరమయితే బొమ్మలు గీసి అసలు మన మేమిటో, మన దేశ మేమిటో, ఇలా సంయుక్త కృషిచేసి ఏ ఏ దేశాలు ఎన్నేండ్లలో పైకి వచ్చాయో, యిలా మనంకూడా పనిచేస్తే ఎన్నేండ్లకి యిలా అవుతామో, అంతా అందమైన బొమ్మలద్వారా మనసుకు హత్తుకునే కథల ద్వారా, ప్రచారం చెయ్యాలి. అదే నా పని. అంటే నేను, రావుగాడు కలిసి, ప్రచారం సాగిస్తా మన్న మాట."

"ఒరేయ్ చాలా బాగుందిరా! ఈదెబ్బతో రాధ దేమిటీ, రాధబాబు బుద్రకూడా గిర్రున మూడు వందల అరవై డిగ్రీలు తిరిగి రావాలి. యిదే మన తక్షణ కర్తవ్యం. రండి, యిప్పుడే ఆయన దగ్గరకు బయలుదేరి పోదాం."

మూర్తి ఉత్సాహంగా చప్పట్లు చరిచాడు. రావుకూడా తన ఆలోచన అమలు జరుపబడుతోందనే ఆత్మతృప్తితో గర్వంగా ఆచారికేసి చూసి నవ్వాడు.

"ఆగండోయ్, యింటి కెళ్ళి తాపీగా సంతోషిద్దురుగాని. సరే, ఆచారి చెప్పిన కష్టం మాదిరి కాకుండా యిదింకోమాదిరి. ఏ దయితేనేం, ఇంతా చేశాక, అసలు మన ఆశయానికి దూరం అయిపోతామేమో! మనక్కావలసింది భారతమాతని వూరిలో అరంగుళం ఎత్తు ఉద్ధరించడమా? లేక రాధా? పాణిగ్రహణమా అనేది తేల్చుకోవాలి. యింతా చేసి, ఒళ్ళు విరుచుకున్న తరువాత, మన కసలుకి మోసం వస్తుందేమో? ఆయనో సర్టిఫికేటు మొగానకొట్టి "బాబులూ! వెళ్ళిరండి అంటే మనం ! డామిట్. కథ అడ్డం తిరిగిందే! అని గిరీశంపోజో, షేక్సుపియరు పోజో, పెట్టి లోక మెడవాలి."

"ఎప్పుడో షేక్స్పియరు పోజు పెట్టాల్సి వస్తుందని యిప్పట్నుంచే, అనుమానాల థామస్ పోజు పెడ్తావేంరా?అసలు వూరికే తిని కూర్చోసి, గాలిమేడలు కట్టేబదులు కాస్త వళ్ళువంచి దేశంకోసం పాటుపడితే నేం రా!"

"దేశంకోశం పాటుపడవద్దని ఎవడూ అనడం లేదోయ్! అదే మన ఉద్దేశ్యం అయితే, నిస్సందేహంగా, సంతోషంగా అందుకోసమే పని చేద్దాం. కానీ, మనస్సులు వేరేచోట పెట్టుకుని అర్థం లేని ఆశలు పెంచుకుని, లక్కడోకాలూ, యిక్కడోకాలూ పెట్టుకుని పనిచేశామంటే చివరి కెటూ కాకుండా నట్టేట్లో మునుగుతాం. ఆ తర్వాత, బోరుమని కడవలకొద్దీ నీళ్ళుకార్చినా వూడిపడేది ఆవగింజంతయినా ఉండదు."

ఆ మాటలతో రావుకు కోపం వచ్చేసింది. "అసలు నీతో యీ సంగతి చెప్పడం నాదే బుద్ధి తక్కువరా! నీ యిష్టం వచ్చినట్లు చేసుకో!

నిన్ను మాతో కలువమని మేమేం బ్రతిమాలామా! బలవంతం పెట్టామా! సరే యీ రోజునుంచి రాధకోసం మేం ముగ్గురం ఒక సహకారసంస్థగా ఏర్పడి, సంయుక్తకృషి సాగించబోతున్నాం. మీ యిద్దరూ, మీ ఏడుపు మీరు ఏడవండి.''

''నువ్వెంత ఎగిరిపడినా నే నెలాగూ యీ పిచ్చిపోకడలకు భాగస్తుణ్ణి కాను, కాలేను. నేను నిజంగా రాధను ప్రేమిస్తున్నాను. నాలో ఏవిధమయిన లోటూ లేదు. ఆమె నన్ను ప్రేమించక పోవడానికి తగిన కారణమేమీ నాకు కనబడటం లేదు. కొంత చొరవ చూపెట్టానంటే తప్పకుండా ఆమె నాదైపూరుకుంటుంది. యిందుకోసం నే నేం మీ ముఠాల్లో చేరక్కర్లేదు.'' నవ్వుతూ అన్నాడు ఆచారి.

''నువ్వలా అనడంలో అక్కడికి మేమే కొరగానివాళ్ళమనే అర్థం స్ఫురిస్తోంది. అది చాలా అన్యాయం. నువ్వు విత్‌డ్రా చేసుకోవాలి.'' శర్మ గట్టిగా అన్నాడు.

''నా గురించి నేను చెప్పాను గానీ, మీరు పనికిరానివాళ్ళని అనలేదే! మీకు మటుకు తక్కువేముంది? వాడు యింకా పైకి చదివి, పెద్ద యింజనీరు కాబోతున్నాడు. రావు తమాషాకు చదువుతున్నాడు కానీ, వాడికి నిజంగా చదువు కావాలా! యీ 'లా' తర్వాత, సోషల్‌వర్కు చదువుతాడు. ఆ తరువాత బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్ జాగ్రఫీలో డిప్లొమా, యిలాంటివన్నీ ఉండనే వున్నాయి. యూనివర్శిటీవాళ్ళ కెంతకోపికుంది, ఎన్ని కోర్సులు తెరిస్తే, అన్నీ చదువుతాడు. ఏస్సీ డి. ఎస్. సి అయిపోయి, ఫారెన్ ఛాన్సు కొట్టేసి ప్రొఫెసరుగా దిగుమతి అయిపోతాడు. శర్మ యిప్పుడు ఎం. ఏ. లిట్ చదువుతున్నాడ! కథలు బొమ్మలు వ్రాస్తాడా? ఏమో, దేవుడు మేలు చేస్తే ఏ సాహిత్య ఎకాడమీకో జాయింటు సెక్రటరీ గాక మానతాడని నమ్మకమేమిటి? పైగా మనలో ఎవడికీ అంగవైకల్యం లేదు. సిగ్గొలం అంతకన్నా కాము. ఇకనేం! ప్రతివాడికి ఛాన్సుంది. అయితే అప్పన్నమే కలిసిరావాలి. దెబ్బతిన్న మిత్రుల అహాన్ని శాంతింపచేయడానికి ఆచారి చిన్న ఉపన్యాసమిచ్చాడు.

''సరేలేగాని, ఒరేయ్ శర్మా, మూర్తీ! మన ముగ్గురం యీనాటి నుంచి ఓ సంఘంరా. సదరు సంఘం 'ది కో ఆపరేటివ్ సొసైటీ ఆఫ్ లవర్స్' అని పిలవబడును''' రావు సహకార సంఘ రిజిస్ట్రేషన్ దరఖాస్తు వ్రాయడం మొదలు పెట్టాడు. ఆచారి, వీళ్ళ, దూరంగా జరిగి యీ తతంగమంతా నవ్వుతో చూస్తున్నారు.

''ఈ సంఘ ఆశయాలు : (1) స్నేహాన్ని చచ్చినా వదలకూడదనే ఉత్తమ ధర్మాన్ని పాటించడం (2) అంతా కలసి ప్రేమించిన ఒకానొక అమ్మాయి ప్రేమ తనలో ఒకడికే లభ్యమయ్యేట్టు చూడడం (3) యీ మాదిరి సంయుక్త కృషిలో వీలైనంతగా సమాజ వికాసాభివృద్ధికి తోడ్పడం.

''ఈ సంఘానికి సభ్యుల సంఖ్య పరిమితమైవున్నది కాబట్టి అధ్యక్ష కార్యదర్శుల ప్రసక్తి లేదు. ముగ్గురూ కలసి సంఘీభావంతో సుహృద్భావంతో పనిచేయడమే లక్ష్యమై యున్నది. యిందులో కొత్త సభ్యులకి స్థానమీయబడదు.

''ఈ సంఘ ఆశయాల సత్వర సిద్ధికోసం ఉమ్మడిగా ఒక సహకార సేవా సంస్థ (సర్వీసు కో ఆపరేటివ్) నెలకొల్పడమైనది. యీ సంస్థ సభ్యులు తమ ఆశయ సిద్ధి కోసం చేసే కృషిలో క్రెడిట్‌లాంటి సదుపాయాలు సకాలంలో ఎరువులు (మెదడుకి) సప్లయి చేయగలదు''

''పైన వివరించిన ఆశయాలు సిద్ధించిన తర్వాత గాని తిరిగి కాలేజీలకు వెళ్ళవలసిన సమయం వచ్చినప్పుడు గాని — ఏది ముందు జరిగితే అది — యీ సంస్థ దానంతటదే రద్దుకాగలదు.

''యీలోగా సభ్యుల్లో ఎవరైనా కుదరక గాని, నచ్చకగాని, యితర కారణాలు వేటివల్లనైనా గాని సంఘంలో నుంచి వెళ్ళిపోదల్చుకుంటే అందుకు అనుమతి యీయబడును. వెళ్ళిపోయిన సభ్యుని స్థానంలో కొత్త సభ్యుని చేర్చుకొనుటకు మిగిలినవారి ఏకగ్రీవానుమతి కావలయును.

''యీ సంఘము యీ తేదీనుంచి అమల్లోకి రాబడును''

శర్మ, మూర్తి కరతాళ ధ్వనులతో డ్రాఫ్టు ఆమోదించబడింది. ఆచారికీ విస్సకీ లోపల్లోపల వీళ్ళు ముగ్గురూ కలిసి సాధించేస్తారేమో నన్న బెంగ పీకుతూనే ఉన్నా, పైకి వ్యంగ్యంగా నవ్వారు.

చీకటి పడింది. ప్రతిరోజులాగే కాకుండా, ఆరోజు మిత్రులకి రేపుగురించిన ఓ కార్యక్రమం స్థిరపడింది. ముగ్గురు ఒకటిగాను, యిద్దరు విడివిడిగాను, కార్యక్రమం అమలు జరపడానికి పూనుకున్నారు. ఒకరిమీద ఒకరు పోటీపడి ఆరాత్రి అందరూ కలలు గన్నారు. యమునానదీ సైకతస్థలాల్లో పున్నమి చందమామ బోసినవ్వుల వెలుగుల్లో, నైట్‌క్వీన్ (!) చెట్ల గుబాళింపుల్లో యిరుక్కుని, నెమలిపింఛం గాలికి రెపరెపలాడుతూంటే ఒక్కొక్కరూ పిల్లనగ్రోవి వూదుతూ రాధని పిలుస్తున్నట్టు వూహించుకున్నారు. దూర దూరంగా విరహోత్కంఠిత అయిన కోకిల కూజితం, పురివిప్పుకున్ననిశ్శబ్దంలో అతిస్పష్టంగా వినబడుతూంటే తన అడుగుల సవ్వడికి తానే బెదురుతూ కడవనెత్తినబెట్టి బెదురు చూపుల్తో తననే వెదుకుతున్న అభిసారిక, రాధికని ప్రతీ


# సర్కార్స్ పాలిటెక్నిక్

(లోగడ సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అని పిలువబడినది)

## మచిలీపట్నం (స్థాపితం : 1956)

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ (ఓవర్సీర్ డ్రాఫ్ట్స్‌మన్) మెకానికల్, ఎలక్ట్రికల్ శాఖలలో లోయర్ హయ్యర్ గ్రేడ్ కోర్సులు సిటి అండ్ గిల్డ్స్ (లండన్), ఎ. ఎం. ఐ. ఎం. ఐ. (లండన్), ఆటోమొబైల్ (మోటార్) పరీక్షలకు, రేడియో ఇంజనీరింగు పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. కనీసార్హత ఎస్. ఎస్. ఎల్. సి. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్రరాష్ట్ర ఇంజనీరింగు సర్వీసులలో మంచి ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలుగల అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపించబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములను ఫస్టుక్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ఆంధ్రప్రదేశ్‌లో ఈ కోర్సులు ఇదివరకు ఏర్పరచబడి యుండలేదు. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి ప్రిన్సిపాల్‌కు పంపండి.

శ్రీ పి. హరిబాబు, ఎ. ఎం. ఐ. ఎస్. ఇ., వైస్ ప్రిన్సిపాల్.
,, టి. ఎస్. కృష్ణమూర్తి, బి. ఎస్. సి., డి. ఎమ్. ఐ. టి., ఎం. ఎస్. ఎ. ఇ. (అమెరికా)
,, టి. ఎస్. నారాయణ, బి. ఎస్. సి., డి. ఎమ్. ఐ. టి., (ఎలక్ట్రానిక్సు)
,, ఎ. వి. సుబ్బారావు నాయుడు, రి. అసిస్టెంటు ఇంజనీర్.
,, డి. సుబ్బారావు పంతులు, రి. హైవేస్ సూపర్‌వైజర్.
,, పి. విఠల్‌బాబు, లెక్చరర్.
,, పి. యల్. నారాయణ, డి. ఎం. ఇ., లెక్చరర్,

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ.,
ప్రిన్సిపాల్, రి. సూపరింటెండింగ్ ఇంజనీర్.

వాడూ రెండోసేను కలలో వూహించుకున్నాడు. యింతలో తెల్లవారింది.

ప్రొద్దున్నే కాఫీ త్రాగుతూ, కళ్ళులోంచి పైకితేస్తున్న అవిరుల మధ్య రాత్రివచ్చిన కలలన్నిటినీ చిత్రించుకుంటున్న విస్సికి "ఒరేయ్ అబ్బాయ్" అన్న నాన్న కేక వినబడింది. కళ్ల జోడు సర్దుకుంటూ గదిబయటికి వెళ్లాడు. అక్కడో పెద్దమనిషి నాన్నతో మాట్లాడు తున్నాడు. "ఇదిగో యీయన మనవూరు క్రొత్తగా వచ్చిన డెవలెప్‌మెంటుఆఫీసరుగారు రా. మన ప్రక్కయింటిలో ఉంటున్నారు. మనకి కొంచెం దూరపు బంధువు కూడాను. నిన్ను చూద్దామని వచ్చారు. యింతకుముందు ఏవో మాటల సందర్భంలో అనుకున్నాంలే నీగురించి." నాన్న పరిచయం చేశాడు. విస్సి కొంచెం తడ బడుతూ నమస్కారం చేశాడు. ఆయన నవ్వి "మీరు రిసెర్చి చేస్తున్నారనిచెప్పారు మీ ఫాదర్ యీరోజుల్లో మనవాడు ప్రతీవాడూ తాలూకా గుమాస్తాఉద్యోగాన్నిదాటిపైకిపోదామనే ఆశయం పెట్టుకుంటున్నట్టు కనబడదు." అంటూ తనని, తనకొచ్చిన మెడల్సునీ ఒకసారి తలిచి కొద్దిగా పొగిడాడు. అన్నిటికన్నా ఆశ్చర్యమేమంటే, వెళ్లిపోయేముందు ఆయన, "మా అమ్మాయి మూడేళ్ల డిగ్రీకోర్సులో మొదటి సంవత్సరం చదువుతోంది. కాస్త లెక్కల్లోనూ, ఫిజిక్స్‌లోనూ నట్టుతోందిట. ఈసెలవలు కాసినీ వూరికే వెళ్లబుచ్చేకన్న ఏదో మీదగ్గిర కొంత నేర్చుకుంటే మంచిదని అనిపించింది. మిమ్మల్ని రిక్వెస్ట్ చేయ్యాలనే వచ్చాను." అని ప్రాధేయ పడుతున్నట్టు అడిగాడు. విస్సీకికాసేపు నోట మాటరాలెదు. ఇంతలో నాన్నే "అదానికేముంది, ఓగంటో, రెండుగంటలో చెప్తే యింతలో పీడిక్కిపోయేదేముంది. ఏం, అనుమానించక్కర్లేదు, ప్రక్కయిల్లేగా. వీడ యినా వస్తాడు, లేక ఆఅమ్మాయే ఇక్కడికి రావచ్చు." అని తన బాధ్యత తగ్గించారు. విస్సి, 'యిదీ కలేనా!' అనే, అనుమానంలోపడి, తనని తాను గిల్లుకు చూసుకున్నాడు.

ఒకరోజు మొబైల్ వాన్‌తోసహా బ్లాకు డాక్టర్ మందులు పట్టుకుని వూర్లోకి వచ్చాడు. ఆబ్లాకు డాక్టరుకీ, ఆచారికీ కాలేజీలో పరిచయం ఉండేది. డాక్టరు డెవలెప్‌మెంట్ ఆఫీసరుగారి యింటి దగ్గిర వాన్ ఆపుచేసి లోపల విశ్రాంతితీసుకున్నాడు ఆవూరిలోకెలాగూ వచ్చాడు కాబట్టి, డాక్టరు ఆచారికోసం కబురు పంపాడు. ఆచారి సాధ్యమైనంత చక్కగా తయారయి, వెనకా, ముందూ టక్‌ప్ మడతలు సమంగా దిద్దుకుని "వెడలే యీ రాజకుమారుడు" అన్న బ్యాంగ్రవుండ్ మ్యూజిక్కులో అడుగులు తీవిగా వేసుకుంటూ, వెళ్ళాడు. డాక్టరూ, ఆచారీ, పిచ్చాపాటీ, చెప్పుకున్నాక, డాక్టరు ఆచారిని ఆఫీసరు గారికి పరిచయం చేశాడు. ఆఫీసరుగారు తమ సంతోషాన్ని ఆపుకోలేక, "మన వూరిలోనే ఒక డాక్టరున్నట్లు తెలియదే అయితే, ఏమండీ! మీరు కొన్ని మందులు వస్తైరా యిక్కడికి సాధారణ అవసరార్థం వదిలిపోకూడదు. ఈయన కా మాత్రం యీయడం తెలీదా! ప్రతి సారీ మీకు కబురు పంపడం లేకపోతే మీరు వచ్చిందాకా, ఆగడం పెట్టుకుంటే ఇబ్బందే" అన్నాడు.

"నే నుండేది ఎంతకాలమండీ! మొన్నే వచ్చినాగానీ మహా అయితే నెలా పదిహేను రోజుల కన్నా ఎక్కువ ఉండను కదా! పైగా యివన్నీ ఎక్కడ పెట్టుకు కూర్చోటం, మా యింట్లో అసలు ఖాళీ లేదు." మొహమాటం వ్యక్తపరి చాడు, ఆచారి.

"ఎంతవరకూ వుంటే, అంతవరకే! ఖాళీకేం, మా యింట్లోనేగా ఆఫీసు! ఆ ప్రక్కగదిలో మీరు యీ యీ వేళలలో ఉంటామని తెలియ జెప్పండి. అప్పుడే కావలసినవాళ్ళువచ్చి మందులు తీసుకుపోతుంటారు. ఈ పల్లెటూరికి ఒకరికన్నా ఎక్కువమంది అవసరం లేదుగా."

ఏమంటావన్నట్లు డాక్టరు ఆచారికేసి చూశాడు. ఎలాగయితేనేం, ఒప్పుకుంటున్నట్లు ఆచారి అంగీకారం సూచించాడు. అప్పటినుంచీ డెవలెప్‌మెంటు ఆఫీసరుగారి యింట్లో ఆచారికో రూం కేటాయించబడింది.

సంఘ వ్యతిరేకులిద్దరూ యిలా ముందడుగు వేయటం, సంఘం అత్యవసర సమావేశానికి దారి తీసింది. ఈ ఆఫీసరు కొత్తగా వూర్లోకి వచ్చాడు. వూర్లోవున్న పెద్దలందరినీ మంచి చేసుకోవాలని చూస్తున్నాడు. అందుకే ఆచారి విస్సీ తఫీమని ఆ వృత్తపరిధిలోనికి జేరిపోగలిగారు. యింక తమ మా టేమిటా అని సంఘసభ్యులు ముగ్గురూ గాఢంగా ఆలోచించారు ఆ వూరి కంతకూ డబ్బు అధికారం, ఉన్నవ్యక్తి రావుతండ్రి. అయితే ఆఫీసరింకా యీయన సహాయాన్ని అర్థించినట్లు కనబడదు.

యిలా వుండగా ఆఫీసరొక రోజు మూర్తిని తనను కలుసుకోవలసిందిగా అర్థించాడు. బంట్రోతుని పంపించి, మూర్తి రెండురోజులు బెట్టుచేసి వెళ్ళడం మానేశాడు. మూడోరోజున ఆయన మూర్తియింటికి వచ్చి, కలుసుకున్నాడు. మూర్తి బయటి సావిడిలో తండ్రీ, ఆయన వేళాకోళంగా పరాచకా లాడుకుంటూంటే యిదేమిటి వింత అని వెనుకాలనుంచి విన్నాడు.

"మీ మూర్తి రెండు రోజులనుండి కబురు పంపుతూంటే రావడం లేదోయ్!"

"అదేమిటి? నాతో చెప్పలేకపొయ్యావా?" పంపించేవాణ్ణి!"

మూర్తి ఉలికిపడ్డాడు. ఇదెక్కడి బాంధవ్యం, ఆ తర్వాత తండ్రి పిలిచి తనూ, ఆయన చిన్నప్పటినుండీ కాలేజీదాకా ఎలా కలిసి చదువుకున్నదీ అంతా వివరించాడు.

"యిప్పుడంటే నువ్వు మా యింటికి రావడానికి బెట్టు చేస్తున్నావుకానీ, మీ నాన్న ఎప్పుడూ మా యింటిదగ్గరే వుండేవాడోయ్! ఇద్దరం కలిసి చదువుకునేవాళ్ళం. యింటిదగ్గర."

"అబ్బే! బెట్టుసరి కాదండీ! నేను దూర్శో 'పి. జి.' కి అప్లై చెస్తున్నాను; ఆ హడావిడిలో వీలు కాలేదు. ఇవాళ వద్దామనుకుంటు న్నాను." మూర్తి సర్ది చెప్పాడు. ఆ తర్వాత మూర్తినిఅతని చదువును గురించి అందులో కష్టనష్టాల గురించీ అటుపైన మూర్తి చేయ దలుచుకున్నదీ, అన్నీ ఆఫీసరుగారు అడిగితెలుసుకున్నారు. ఆ సాయంకాలం మూర్తి ఆఫీసరు యింటికి వెళ్ళడానికి నిశ్చయమయింది.

సంఘం నియమాల ననుసరించి, యీ కొత్త సంగతిని మూర్తి, రావు, శర్మలకి అందజేశాడు. వాళ్ళిద్దరూ ఇతని అదృష్టానికి అభినందనలర్పించి తమనికూడా యీ రాధికా పరిచితుల బృందంలో కెలాగయినా చేర్చవలసిందిగా అర్థించారు.

ఆ సాయంకాలం సూటు, టై, వేసుకుని బయలుదేరిన మూర్తిని అట్నూ, ఇటూ తాటిపాకల్లోంచీ, చేలగట్లపైనా, జనం విరుగబడి చూశారు. ఆ నడిచివెళుతున్నవాండాతనాన్నిరెప్ప లార్పకుండా చూసి, ముక్కున వేలేసుకున్నారు. మూర్తి ఆఫీసరుగారి యింటిదగ్గరకు చేరేసరికి ఆయన బయటకు వచ్చి మూర్తిని ఆహ్వానించాడు. లోపలి వసారాలో ఆఫీసరుగారి సంతానమంతా భార్యా, పిల్లాడు, యిద్దరు కూతుళ్ళు, సోఫాపైనా, కుర్చీలోనూ, కూర్చుని ఉన్నారు. ఆఫీసరుగారు వాళ్ళందరికీ మూర్తిని పరిచయం చేస్తుంటే ఏదో తెలియని సిగ్గుతో మూర్తి కుంచించుకు పోయాడు. ఆఫీసరుగారి భార్య చాలా ఆప్యాయంగా ప్రశ్నలు కురిపిస్తోంది. కొన్నింటికి తన ప్రమేయంలేకుండా ఆయనే సమాధానం చెప్పేస్తున్నాడు. రాధ తన గ్రే గబర్డీన్ సూటుకేసి అదేపనిగా చూస్తూంటే, మూర్తి కూర్చున్నచోట ఈజీగా వుండలేక పోయాడు. వాళ్ళందరికళ్ళూ తనమీదే ఉన్నాయి.

అంతా అయాక సమాజవికాసాన్ని గురించిన విషయాలు ప్రస్తావనలోకి వచ్చాయి. ఆయన నెమ్మదిగా అన్నాడు, "మూర్తీ, నువ్వేమనుకోకపోతే, ఒకటి చెప్తానోయ్! నీ సహాయం కొంచెం అవసరం నావనిలో. ప్రభుత్వం, ప్రణాళికలు, సమాజ కేంద్రాలు అన్నీ నీకు తెలుసుగా. యీవూర్లో ఒక స్కూలు, హాస్పిటలు, రేడియో రూంలో చిన్నపార్కు, తీర్చినట్టున్న వెడల్పాటి రోడ్డులు, చేలకి నీటి సదుపాయానికి బోదెలు — యిలాంటివన్నీ వూర్లోవాళ్లే స్వయం కృషితో నెరవేర్చుకుంటుంటే ప్రభుత్వంకూడా కొంత తోడ్పడాలని ఆశయం. నువ్వు తలుచుకుంటే యిందులో ఎంతైనా చేయగలవు. నీ స్నేహితులు నువ్వు కాస్త యీవిషయాలన్నీ అందరికీ నచ్చచెప్పడంలో నాకు సహాయపడాలి. అందరికన్నా ఎక్కువగా, నువ్వు యీబిల్డింగులు రోడ్లు, కాలువలు విషయంలో కాస్త చేయూత నివ్వాలి. యిది నా ప్రార్థన అనుకో!"

"అదేమిటండీ అంత అలా అంటారు! మీరేం చెప్పినా చేస్తాను. మీరు ప్రార్థిస్తున్నా

[మిగతా 59 పేజీలో]

# ప్రేమకథ

[36 వ పేజీ తరువాయి]

నంటే, నాకు పడ తిట్టుతున్నట్టు అనిపిస్తోంది." మూర్తి ఖంగారుగా అన్నాడు.

ఆదొకచమత్కారంగా తీసుకొని అంతా నవ్వారు.

"ముందర స్కూలుకి, హాస్పిటలుకీ ప్లాన్లు రెండు గీసిపెట్టవోయ్. వాటికి గవర్నమెంట్ శాంక్షన్ సంగతి నేను చూసుకుంటాను. నువ్వు నీకు తీరికున్నప్పుడు వచ్చి యిక్కడే పని చేయవచ్చు. సికావలసిన సదుపాయాలన్నీ మావాళ్ళు చేస్తారు. ఆఫీసులో డ్రాయింగు సామాన్లన్నీ ఉన్నాయి. అన్నట్టు కాస్త ఉత్సాహం ఉన్న కుర్రాళ్ళు యిద్దరు ముగ్గురుంటే బాగుండవోయ్, చకచకా యీ ప్రచారమేదో కానియ్యడానికి!"

మూర్తికి శ్రమలేకుండానే కోరిక తీరింది. చాలా ఉత్సాహంగా అన్నాడు, "మీకు సహాయం అంటున్నారుగాని, అసలు మీరు లేకుండానే అంత పని చేసేయగలవాళ్ళు నాస్నేహితులు యిద్దరున్నారు. ఒకడు యీ వూరుకంతకీ మంచి మోతుబరి. అతను లేకుండా ఏరకం వికాసమూ యీవూరిలో జరగనే జరగదు. పైగా అతను యూనివర్సిటీలో 'లా' చదువుతున్నాడు.— బ్రహ్మాండమైన వక్త. ఆంధ్రదేశంలోని అన్ని కాలేజీల డిబేట్లలోనూ పాల్గొని రకరకాల కప్పులు నొల్లుకుపోయిన బాపతు. అతన్ని మీరాదడి గారంటే చాలు, యింకవూరు సంతసించుకోవడదీసుకున్నట్టే".

"ఆయన పేరేమిటండీ!" అంది మొదటిసారిగా మాట్లాడుతూ రాధ.

మూర్తి చెప్పాడు. దాంతో రాధముఖం వికసించినట్టయింది.

"అవును నాన్నా! మొన్న మాకాలేజీలోనూ ఆయనదే ఫస్ట్‌ప్రైజు. చాలా బాగా మాట్లాడతారు."

"అబ్బా, అంత పేరున్నవాడా! యింతవరకూ తెలిసిందేగాదేం, నాకు!" అన్నాడు ముసలాయన.

"మావాడింకోడున్నాడు. పేరు శర్మ. కాని బయటిపేరు 'చైత్రశ్రీ'. ఆ పేరుతో రకరకాల కథలు, నాటికలు, నాటకాలు వ్రాసి ఆంధ్రదేశమంతా ఆమూలనుంచి యీమూలకి దున్నిపారేశాడు. పత్రికలు, రేడియో ద్వారా వాడు తల్చుకున్నాడంటే ఒక చక్కటి నాటకం వ్రాసి ప్రజ అందరికీ హత్తుకునేలా ప్రదర్శించగలడు. పైగా వాడు పెయింట్ చేసినవి చాలా తెలుగు, ఆంగ్ల పత్రికల్లో పడుతుంటాయి, మీరు చూశారో, లేదో! వాడి నొకడ్ని అడగండి. లేదా, మీబదులు నేనడుగుతాను."

"పెయింటింగ్సు నేను చూడలేదుగాని, కథలు నేను చదివాను నాన్నగారూ. చాలావరకాయి నాకాయన కథలంటే చాలా యిష్టం."

"ఎవరోయి, ఆ చైత్రశ్రీ! పేరు తమాషాగా ఉందే!"

"అట్టే కొంత పొరడికోసం అలా పేరుపెట్టుకున్నాడు లెండి! చాలా చలాకీ అయినవాడు."

"మా అమ్మాయి కాలేజీలోనూ స్కూల్లోనూ, నాటకాల్లోవేసి బహుమతులూ అవీ పొందిందికూడా. ఓ మంచి నాటకంఒకటి వ్రాసిస్తే మాఅమ్మాయికూడా ఏదో పోర్షను వేస్తుంది. కనుక్కుందాం ఉండు అతన్ని. నాకు మీవాళ్ళిద్దర్నీ ఓసారి పరిచయం చేద్దూ, మంచి వాడివి."

మూర్తి తనపని యింత సత్వరంగా, సక్రమంగా ముగిసి పోవడంచూసి, ఆశ్చర్యపోయాడు. ఆతర్వాత సెలవుదీసుకుని వెళ్ళిపోతూ సరాసరి రావు యింటికి వెళ్ళాడు. అప్పటికే శర్మ వేంచేసి ఉన్నాడు, మూర్తి చెప్పేకబురు ఎలా ఉంటుందోననే ఉత్కంఠతో.

"ఒరేయ్, వెధవాయిలూ! నాకన్నా ముందే మీరిద్దరూ ఆమె హృదయాన్ని సమానంగా పంచేసుకుని ఏలుకుంటున్నార్రా! మీమురాక్రమణ తగలడ!" మూర్తి అసూయ అభినయిస్తూ చెప్పాడు. ఆరాత్రి వాళ్ళకో పండగ. సంఘం దిగ్విజయం కాబోతోందన్నసూచనలు. ఈదెబ్బతో ఆనాటినాటో ఒక్క, వీళ్ళ మరో ప్రక్క నోట్లో వేలుపెట్టుకుని చూడాల్సిందే! యింత చక్కగా యింత త్వరగా అనుకున్నది అవబోతోందంటే వాళ్ళతో వాళ్ళకే నమ్మకం లేకుండా పోయింది. ఇంకేంత! అపాత్రం అసలా చిక్కాలే గాని, చిక్కిన తర్వాత యింక ఆపడం బ్రహ్మతరమా!

మర్నాడు మూర్తి, రావునీ శర్మనీ ఆఫీసరు గారికి పరిచయం చేశాడు. ఆయన అమందానంద కందళిత హృదయారవిందుడై వారిద్దర్నీ తెగపొగిడి, సహాయాన్నపేక్షించాడు.— మీరంతా భావిభారత భాగ్యవిధాత లన్నాడు. మీభుజస్కంధాలపైన భారతమాత భాగ్యోదయం ఆధారపడి వుందనికూడా అన్నాడు. ఆతర్వాత ఒక జాతీయదినాన పెద్దపెట్టున ఉత్సవాలు జరపడానికిన్నీ, ఆరాత్రి బహిరంగసభ, తర్వాత నాటకం వేయడానికిన్నీ నిశ్చయించారు. ఒక సరిక్రొత్త నాటకాన్ని అన్ని హంగులతో వ్రాసి ప్రదర్శించడానికి శర్మ అంగీకరించాడు. రావు ఆచుట్టుపట్ల పల్లెటూర్లకీ, పల్లెలకీ ఆయనతో కలిసి తిరిగి ఉపన్యాసాలీయడానికి అంగీకరించాడు.

యీమాదిరిగా రాధచుట్టూ 'పరిచయం' వ్యాసార్థంగా గీయబడిన వృత్తంలోకి మిత్రులు అయిదుగురూ ఎలాగయితేనేం జేరుకున్నారు. విప్పి అక్కర్లేనివీ, కావల్సినవీ అన్నీ కలిపి అత్యుత్సాహంగా, గంటలు తరబడి ఆమెకు బోధిస్తున్నాడు. తను లెక్కచేస్తుంటే ఆమె మీదికి వంగినప్పుడు, తనకి తగుల్తున్న ఆమె అణగని కెరటాలలాంటి వెంట్రుకల సువాసనల్ని ఆస్వాదించి మూర్తి, "డివైడెడ్ బై డివిక్స్" అనడానికి బదులు 'శివేవాడానివి' అనేస్తున్నాడు రహస్యంగా ఆమె చెవుల్లో వినబడీ వినబడకుండా. ఆవారి డిస్పెన్సరీలోకి రాధ రోజూ తనగురించో, రాధ తమ్ముడు, చెల్లాయిగురించో వస్తుంది. ఓరోజు రాధ కంట్లో నలకపడుతుంది మరోరోజు నేలి చిగురు ఎక్కలాగితే వాస్తుంది, ఇంకో రోజు యింకోటి. మొత్తానికి ఆవారి ఏదో వంకతో ఆమెని తాకి స్వర్గసుఖాలనుభవిస్తున్నట్టూహించుకుంటున్నాడు. మూర్తి ప్లాను గీస్తుంటే రాధ వచ్చి ప్రక్కన నిలబడుతుంది. ఆరకరకాల పెన్సిళ్లతో, అతి జాగ్రత్తగా అక్షరాలు, అంకెలు, గీతలు అతను గీస్తుంటే రాధకి ఆసక్తిగా చూసి ఆశ్చర్యమేస్తుంది. ఆమె రాగానే గీస్తున్న గీతల్నాపుచేసి, రాధ అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు చెప్పి తన యింజనీరింగు విజ్ఞానమంతా ఆమెకు బోధిస్తాడు మూర్తి. యీ ప్రపంచమంతా యింజనీర్లపైనే ఎలా ఆధారపడి ఉందో, అసలు యీ విద్య ఎంత ప్రాచీనమో అంతా వివరిస్తాడు, రావుతో అతడి అభిప్రాయాలు కాంగ్రెసు పునాదులతో లోతుగా నాటాలనే సదుద్దేశ్యం కలిగినవాడై, ఆమె లేత చిరునవ్వుని చూసి "మున్ముందు నావాడవైతే, ఓ 'రాధా మహల్' డిజైన్ చేసి శాశ్వతంగా నీపేరు నిలబెట్టనా, రాధారాణీ!" అంటూ, తనలో తానే అలా మురిసిపోతాడు!

శర్మతో మాట్లాడ్డమంటే రాధకి ప్రాణ[illegible]. అతని నాటకంలోనూ ఆమె పాత్రధారి. ఆమెకి ఏమాదిరి పాత్ర ఎక్కువ యిష్టమైనా, ఎలాంటి ఆకారం, నడత గలిగిన పాత్ర ఆమెకి నప్పుతుందో ముందు తెలుసుకుని శర్మ ఆపాత్రని సృష్టిస్తున్నాడు. నాటకం అయిపోయాక రిహార్సల్సు మొదలు. రాధ నాయిక, శర్మ నాయకుడూ దర్శకుడు, రచయితకూడా. యింకరావు యిచ్చిన ఉపన్యాసాలు వేటికే రాధ హాజరుకావడం మానలేదు. ఆమె ఎదురుగా ఉంటేనేగాని రావు ఉపన్యాసం నయాగరా జలపాతంలాగ వెల్లువడదు. ఉపన్యాసం అయాక ప్రతిసారీ రాధ రావుతో "చాల బాగుందండీ" అంటుంది. "మీకన్నానా!" అనబోయి ఆపుకుని తన్మయంలోకి వెళ్ళిపోతాడు రావు. వూరులో ఉన్నోడొక్కడికి కావల్సిన మన్ను, యితర ఖర్చులూ తను భరిస్తానని రావు ప్రకటించినప్పుడు, వూళ్ళోవాళ్ళ తరఫున ప్రభుత్వం తరఫున ఆఫీసరు. రాధచేత రావుకి దండ వేయించాడు, కృతజ్ఞతగా రాధ దండవేసి అత్యుత్సాహంగా చప్పట్లు చరిచింది.

మిత్రులెవ్వరికీ మరొకళ్ళి కలుసుకోడానికే వీలు చిక్కడం లేదు. రోజు రోజంతా రాధకోసం చేసే తమ తమ సాధనల్లో మునిగి పోతున్నారు. ఓ సారి సాయంకాలం సహకార ప్రణయం తాలూకు సంఘం సమావేశమయింది.

"ఏంరామూర్తీ, ఎలావుందిమనపని!" అన్నాడు రావు.

ఓ భేషుగ్గా వుంది. విశ్వాసురుత్వం, ఆవారి వైద్యం చేసే సరికి ఏదో ఒలుకుతుందని వూహాగానాలు చేస్తున్నారు. మనలో మన మాట

అసలు రాధ నన్ను ప్రేమిస్తోందేమోనన్న అను
మానం నాకప్పుడప్పుడు కలుగుతోంది. మొన్న ఓరోజు నేనావెవచ్చినా చూడకుండా తలవంచుకు పని చేసుకుంటూంటే ఏం చేసిందనుకున్నావు? అక్కే చెప్పకూడదు. తల్చుకుంటే నాకే సిగ్గేస్తోంది''.

''ఓరి వెర్రి నాగన్నా! అక్కే పెట్టుకోరా! శాలి తొందరపడి నిర్ణయానికి వచ్చేయకు. ఆమె అందరితోటే అలాగే చనువుగా ఉంటోంది. మొన్న ఆమే ఆచారీ కలిసి షికారు పోతున్నారు. ఆతర్వాతరోజు సాయంకాలంనాదగ్గరికి రిహార్సలు కోసంవచ్చి 'రిహార్సులావద్దూ ఏం వద్దు, ఏమన్నా కథలు చెప్పండి' అందిచిన్నపిల్లలా పీడపడి. రావుతోటీ అంతే చనువుగా తిరుగుతోందట''

''అరె! ఇదేమిటో బలేగా ఉందే!''

''ఒరేయ్! అలా ఒకసారి బయటికివెళ్ళి తాపీగా ఆలోచించుకుందాం రండిరా''—రావు.

పదిహేను రోజుల తర్వాత సహకార ప్రణయ సంఘం తాలూకు సభ్యులు ముగ్గురూ బయల్దేరి షికారు పోతున్నారు. ఈమధ్య 'నవనాణ వికాసంలో పడి, సంఘవికాసాన్ని కొంతపాడు చేశామని ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చిన వారై.

అలా వెళ్తోంటే, ఆఫీసరుగారింట్లోంచి—వీధి గదిలోంచి గట్టిగా ఆగి ఆగి వేళాకోళాలు, కిలకిలలు వినవస్తున్నయి. అందులో యిద్దరే భాగస్వాములు—రాధ, విస్సి. మిత్రులు ముగ్గురూ కొంచెం ఆగి ఒకరిమొఖాలొకరు చూసుకున్నారు. ఆతర్వాత ఏమీ మాట్లాడకుండా ఏటి ఒడ్డుతోటలోకి దారితీసి షామియానాలు వేట కూర్చున్నారు.

ఏరు చిన్న రొదతో పారుతోంది. దూరంగా వేటవేసిన యువక వైద్యశాలలమించి పసుల కాపర్లు ఆవుల్ని గేదెల్ని తోలుకొస్తూ ఎలుగెత్తి రాగాలు ఆలాపిస్తున్నారు. ఎదురుగ్గా అంకలో జొన్నచేలు వాటిమధ్య ఎత్తుగామంచె, ఆమంచె పైని 'వడిశెలుత్రాడు' తిప్పుతూ పైకితుకొడుకు కనిపిస్తున్నారు. ముగ్గుర్లోనూ బయటా భయంకరమైన మూగతనం ఆవరించుకుని ఉంది.

''నువ్వెప్పుడెళ్ళాలిరా కాలేజీకి'' మూర్తి అడిగాడు రావుని.

''ఇంక సరిగ్గా యిరవై రోజులకిరా. శర్మగాడు అంతకుముందే పోవాలిట''.

''పిడపని బాగుందిరా. సీటు వచ్చింది లేనిదీ ఆగస్టు దాకా తెలియదు. అప్పటిదాకా ఇక్కడే పైతాయిస్తాడు.'' శర్మ అన్నాడు రావుతో మూర్తి గురించి.

''మరేరోయ్! ఆచారిగాడు, విస్సికూడా ఓపదిహేను రోజుల్లో పోతారు. ఇక మిగిలేది పీడు ఒక్కడే. కొట్టావులే ఛాన్సు పో''

''అదేం కాదురా! నేనిమధ్య హైద్రాబాదు పోయే ప్రయత్నముంది. బహుశా మీ అందరికన్నా నేనేముందు పోతానేమో''! బాధగా అన్నాడు మూర్తి.

అసలెలాగ యీ పిల్లపిడి ఏడదియటం? ఈమె దొరకనేమో అంత చిక్కకుండా వుందే? అన్నాడు రావు.

''పోనీ, కనీసం ఏ ఒక్కడికైనా ప్రత్యేకాభిమానం చూపిస్తే, మిగతావాళ్ళమంతా ఫీల్డు నుంచి రిటైరై ఉండేవాళ్ళం. కాని ఆ అమ్మాయి చాలా గడుగ్గాయిగా ఉంది, అందరికీ ఆశలు రేపుతోంది. లేకపోతే, మనమే పెంచుకుంటున్నామా! అసలు మనం లోతైన ఊబిలోకి, పీకదాకా దిగిపోయాం, ఇక ఇక్కడినుంచి ముందుకు వెళ్లలేం, వెనక్కీ వెళ్లలేం.'' అన్నాడు వెత్తిశీ, పురక్, శర్మ.

''వూరికే సినికల్‌గా మాట్లాడకోరేయ్! — ఇందులో వూబి ఏముంది! మొదట్లోనే అనుకున్నాంగా, ఆమె ఎవరో ఒకర్ని పెళ్లి చేసుకుంటే, మిగతా అంతా సంతోషించాలి. ఇప్పుడు మన అందరితోనూ ఆమె ప్రవర్తన సమానస్థ బహుశా మనలో ఎవడా అనే విషయం సరిగ్గా తేల్చుకోలేనట్టు కనబడుతోంది. కాని తప్పకుండా మనలోనే ఒకడిని పెళ్లి చేసుకుంటుందనే నమ్మకం నాకుంది. అదే సిద, మన ఆశయం. ఇంక నీకీ ఏడుపెందుకు?''

''ఇందుకురా, యింత కష్టపడి నాటకాలు గీటకాలు వ్రాసి ప్రదర్శిస్తున్నది! ఇలా తప్పిపడి పిల్లేదు. ఇవాలో రేపో యీసారి అటో యిటో తేల్చుకోవాలి. ఇక తర్వాత నేను పిచ్చి వేషాలు మానేసి శ్రద్ధంగా చదువులో పడాలి. ఫైనలియర్ రా!''

''ప్రేమ అంటే ఏమిటిరా! అసలు నీకేమన్నా బేసిక్ అయిడియా ఉందాంట!'' ఎవర్ని నిన్న పెళ్లి చేసుకుంటె చేసుకో, లేకపోతే నేను శుభ్రంగా చదువుకుంటానని వీరసకోటీ పోజు పెట్టి చెప్పడంట్రా ప్రేమ అంటే! ప్రేమ ఒక హృదయగతమైన అనుభవం. అది ప్రతివాడి మనస్సులోనూ ఉంటుంది. చిన్నప్పుడు తోటివాళ్లనీ అన్నల్నీ, అక్కల్నీ, చెల్లెల్నీ అమ్మనీ ప్రేమిస్తాం. పెద్దయ్యాక జీవితభాగస్వామి నెరుకోడానికి పరోవ్యక్తిని ప్రేమిస్తాం, అయితే ఆ ప్రేమవేరు, యీ ప్రేమ వేరు. అది నిస్వార్థమైన ప్రేమ. సీతల్ని నిన్ను ప్రేమిస్తుంది, నువ్వు కౌగిలించుకుని తూగలాడినా, నిన్ను ప్రేమించడం మానదు, అందులో ఆమెకి స్వార్థం ఏమీలేదు. అయితే స్త్రీపురుషుల మధ్య ప్రేమ అంత స్వార్థరహితమవడానికి వీలులేదు. ఇందులో ఎదుటివ్యక్తినుంచి రెస్పాన్సు ఉంటేనేగాని వన్‌వేట్రాఫిక్‌లాగా సాగిపోవడం కష్టం. ఇందులో పరస్పరం కొంత త్యాగం చేయగలిగి ఉండాలి. కొంత ఓపిక పట్టాలి. ఇదొక సరళమైన భావం, యిది పెంపొందడానికి కొంత కాలం జరగాలి. యిపాడు మనకి రాధ దగ్గర్నుంచి కొద్దిగా





## బాలబాలికలు కావలెను

ఒక సుప్రసిద్ధ డైరెక్టరుచే తీయబడనున్న ఇండియన్ ఫిలిములో ప్రముఖ పాత్రలు ధరించుటకు బాలబాలికలు కావలెను. శక్తి సామర్థ్యములు గలవారికి మంచి అవకాశం. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలో ఇంటర్వ్యూలు. స్వయముగా సంప్రదింపులు లేవు. సెలెక్షను అయినతరువాత 2 సం. కంట్రాక్టు తప్పనిసరి. వివరములకు:

**SCREEN ART PRODUCTIONS,**
(PRODUCERS AND DISTRIBUTORS)
Gopal Nagar, AMRITSAR.

రెస్పాన్స్ వస్తోందిగదా! నాలుగు రోజులు ఓపిక పట్టడానికేం! ఇంక నువ్వు కష్టపడ్డానంటావా! కష్టపడకుండా ఏమిటి జరుగుతుందిరా వెర్రి వాడయినా, యీ రోజుల్లో! అందులోనూ ప్రేమ లాంటి ఫ్లూడ్‌ని నీలోనూ ఆమెలోనూ పరిమితం చేయగలగాలంటే ఎంత కష్టపడాలి. అందుచేత, కాస్త ఓపికపట్టు." రావు ప్రేమ పాఠం చెప్పాడు.

రాత్రి తిరిగి యింటికి వచ్చాక, అందరిలోనూ ఒకే రకం అనుమానాలు, బాధలూ పీడించాయి. ఎలా ఆమెకి తను అభిప్రాయం వ్యక్తం చేయడం? లేదా, ఆమె మనసులో ఎవరిమీద ఎక్కువ మోజు ఉందో ఎలా తెలుసుకోవడం!

ఆచారి, విస్సి కూడా యించుమించు యిదే సమస్యలో ఇరుక్కున్నారు. ఆచారితో ప్రతిరోజూ ఓపూటగంటైనా రాధ గడుపుతోంది. రోగాలు, మందులు గురించి ప్రశ్నలు వేస్తుంది. రకరకాల లాటిన్ మాటలు తీసుకొచ్చి వాటి అర్థాలు, ఆరోగ్య లక్షణాలు గురించి ఆరాతీస్తుంది. విస్సితో మరోసారి. విస్సి తను యింటికి రావడం ఏమాత్రం ఆలస్యమయినా, తటాలున అతని గదిలోకి నోటు బుక్కు పట్టుకు వచ్చేస్తుంది. అతను చెప్పే రకరకాల సైన్సు కథల్ని ఓపిగ్గా వింటుంది. పళ్ళరసాలు, టానిక్‌ల నుంచి, క్రింద దాకా అన్నిటి వివరాలు వాటినెలా తయారు చేసేది, ఎలా పంపించేది అన్నీ అడుగుతుంది. "మీ కింత ఎలా తెలిసిందండీ' యివన్నీ మీకు చెబుతారా! లేకపోతే మీరు ఎక్కడన్నా వేరే చదువుతారా!" అంటుంది అమాయకంగా రాధ. విస్సి యీ ప్రపంచానికి చాలా దూరంగాపోతాడు, ఆమాటకి!

ఒకరోజు విస్సి రాధ ఆహ్వానంమీద, ఆమె పుట్టినరోజు పార్టీకి వెళ్ళి ప్రాసిన ఎంద్రదలోక మహాలోక ప్రణయగాథ నొకదాన్ని ప్రెజెంటుగా తీసుకుని వచ్చాడు. రాధ ఎదురుగానున్న హాలులో అడుగుపెట్టిన విస్సి, అంతక్రితమే, అక్కడ శర్మ, మూర్తి, ఆచారి ఉండడంచూసి తమబడ్డాడు. వాళ్ళ ముగ్గురి చేతుల్లోనూ కూడా ఏవో ప్రెజెంట్లున్నాయి. వాళ్ళూ యిదే సందర్భంలో అక్కడికి వచ్చారని చెప్పడానికి సందేహం లేదు. రాధకూడా అక్కడేవుంది — వాళ్ళతో సరదాగా కబుర్లు చెబుతోంది. తను చూడగానే, లేచి నవ్వుతూ, "రండి, సైంటిస్టు గారూ!" అంటూ ఆహ్వానించింది. విస్సినిచూసి మిగిలిన ముగ్గురూ పొందిన ఆశ్చర్యం తగ్గేంతలో రావు గుమ్మం దగ్గిర నిలిచాడు, వీళ్ళని చూస్తూ.

"బాబురుగారు సరిగ్గా ఎంకుయిల్ టు ది సెకండ్!" అంది రాధ.

"మామి సుంద్రంగా ఉందని మహాబాబు డైపల్ లైఫ్ కలిపెట్టాడు!" అన్నాడు రావు కూర్చుంటూ.

అందులోని భావం మిగతా నలుగురికీ అర్థమయింది గాని రాధ కర్థంగాలేదు. కాని ఆమె అదొకవిధంగా అన్నట్టు నవ్వి ఊరుకుంది. ఇంతలో ఆఫీసరుగారు బయటినుంచి వచ్చి విడివిడిగా కృతజ్ఞతలు వెలిబుచ్చాడు. వాళ్ళందరూ ఒకరికి ఒకరు తెలిసినవాళ్ళేననీ, పైగా చాలా సన్నిహితులనీ తెలుసుకున్నాక, రాధ, ఆమె తండ్రీ కూడా ఆశ్చర్యపోయారు.

"ఇన్నాళ్ళనుంచీ ఏ ఒక్కరూ కూడా చెప్పారు కాదేమోయ్!" అన్నాడాయన.

"ఇందులో చెప్పడానికేముంది! మేం అందరం అంత పర్సాకా కలిసి 'లోఫింగు' చేసే వాళ్ళంగాని, సమాజవికాసం కోసం పాటుబడాలనే సత్సంకల్పం ఎప్పుడయితే కలిగిందో, వెంటనే కాలాన్ని ఎలాగైనా సద్వినియోగం చేయడం మంచిదని పోయాం. ఒకసారి ఎనిమిగ్ మునిగిన తర్వాత యింక చూడండి, తలెత్తి అటూ యిటూ చూడడానికెంతమాత్రం టైం, యిష్టమూ రెండూకూడా ఉండవు. మేం అయిదుగురం ప్రస్తుతం విడివిడిగా పనిచేస్తున్నా, అందరిలోనూ ఒకేరకం అభిప్రాయాలున్నాయి, లెండి!"— రావు.

"అవును, ఒకే వయస్సువాళ్ళు, ఒకే మోస్తరు హోదా చదువు అన్నీ ఉన్నవాళ్ళకి ఏంలోటు! నాకు మిమ్మల్ని చూస్తే నిజంగా కన్నులపండుగా ఉందండీ!"

"మీరు మొదటినుంచీ మేమంటే ఎంతో అవ్యాజానురాగం చూపిస్తున్నారు". లాయరు రావు ఒక్కడే ప్రసంగం అంతా జరిపిస్తున్నాడు, రాబోయే అసలు విషయానికి నాందిగా. ఆరోజు ఆమె వివాహం సంగతి అటో యిటో తప్పనిసరిగా తేల్చుకోవాలనే విషయంపైన వారిలో విడివిడిగా ఏకాభిప్రాయం ఉంది.

"యిందులో నా అనురాగం మీకు కొత్తగా సిందేముంది. నాహోదా కన్న, సాంఘికంగా నాపర పతికన్నా, మీరందరూ చాలా ఎక్కువస్థాయిలో ఉన్నారు. మీలాంటి ఉన్నతస్థానాల్లో ఉన్న వాళ్ళు నాయింటికతిథులుగా ఈరోజువచ్చి, నాకింతగా గౌరవమియ్యడమే నా అదృష్టం".

"మీరు చాలా అన్యాయం చేస్తున్నారు మాకు" అయిదుగురూ ఏకగ్రీవంగా అన్నారు.

"మీరలా అడకువ, వినయం చూపెట్టడం కూడా మీగొప్పదనాన్ని ఎక్కువ చేస్తుంది" ఆఫీసరుగారు అతిథులు ఒకర్నొకరు గౌరవించుకోడంలో అంతకంతకి ఒక్కొక్కమెట్టు క్రిందికి దిగుతున్నారు.

"దానికేముందిలెండి, మీకూ రత్నంలాంటి పిల్లలున్నారు. మీఅబ్బాయి ఐ. ఏ. ఎస్. ఆఫీసరో కాక పోతాడని మీఅల్లుడొక ఉన్నతోద్యోగి కాకపోతాడని గ్యారంటీ ఏమిటి?"— రావు.

# రామచిలుక

★

## బి.వి. నరసింహారావు

పంజరంలో రామచిలుక
పలికెమాటలుముద్దులొలుక
"అక్కా! రమ్మా! నీళ్లు తెమ్మా!
చక్కగా చుట్టానికిమ్మ"ని॥

మిగల ముగ్గిన పండ్లు ఎందుకో
నగము సగమే కొరికి తింటూ,
నీళ్లు త్రాగుతు, ఇనప ఊచలు
గోళ్లతో, ముక్కుతో లాగుతు॥

తోటలోపల చెట్లపై తన
తోటి పక్షులు స్వేచ్ఛనుంటే,
పంజరంలో బందియై తన
బ్రతుకు వ్యధతలపోయకింతయు॥

పిల్లలంటే తనకు కూడా
వల్లమాలిన ఇష్టమేను;
పిల్లలంటే మాత్ర మెందుకో
తల్లడిల్లును గోలచేయును॥

బందిఖానా తనకు ఇల్లని
బంధువులు ఈ మనుషులేయని
యోగి వలె నిశ్చింత పెంచును
త్యాగి వలె నిస్వార్థమెంచును

ఒకక్లబ్బులో నలుగురు మిత్రులు కూడి, "పెండ్లికి ఏది ప్రధానం?" అన్న విషయంమీద చర్చలు జరుపుతున్నారు అందులో ఒకాయన—

"పెండ్లికి ప్రేమ ప్రధానం" అన్నాడు.

ఇంకోకాయన-"పెళ్ళికి కట్నం ప్రధానం" అన్నాడు

మరోకాయన—"పెళ్ళికి అవకాశం ముఖ్యం" అన్నాడు వేదాంత ధోరణిలో,

నాలుగో వ్యక్తికి ఏంతోచక. ఒక నిముషంపాటు గాఢమైన ఆలోచనలో పడ్డాడు. మిగతా ముగ్గురూ అతనికేసి ఆతురతగా చూశారు—ఏంచెబుతాడోనని.

"పెళ్ళికి వధూవరులు ముఖ్యం" అన్నాడు. నాలుగో వ్యక్తి ఏంపాలుపోక తనూ మాట్లాడినవాడవుదామని.

"నానేష్"

"అలా అనకు బాబా! నా అంతరం తెలియకుండా కలలుగనేటంతఫూల్‌నిగాను. తలక్రిందులా తపస్సుచేసినా నేను నాకొడుకుని ఐ. ఏ. ఎస్. కి కూర్చునేదాక చదివించలేను. నాకూతురికి అంతంత అంతస్తుల్లోని మొగుడిని తేలేను".

రాధ చాలా సహజంగా తండ్రిని బలపరుస్తున్నట్టు ప్రశాంతంగా నవ్వింది. కొద్దిపాటి సిగ్గుతో ఆమె అంత సహజంగాను, అమాయకంగాను నవ్వగలగడం చూసి, మిత్రులందరూ ఎవరిలో వారు అసూయలాటిది అనుభవించారు. తమకు తెలియకుండానే.

"రాధ కేమండీ! ఆమెలాంటి సైళ్ళంకోసం ఎవడైనాసరే వెయ్యేళ్ళు తలక్రిందుగా తపస్సు చేసినాచాలదంటాను!" చమత్కరిస్తున్నట్టు రావు జారాడు.

"పుట్టినరోజు పండగ పూటా ఏమిటినా మీద ఈ దండయాత్ర! మీరు మాట్లాడుకోడానికి వేరే యేందొరకలేదా!" రాధ బుంగమూతి పెట్టి అంది. ఆభంగిమ, మిత్రులందరి హృదయాలని గుప్పిళ్ళతో పిసికినట్టు చేసింది. వదుల్చుకోలేని దురద వాళ్ళకి మనశ్శాంతి లేకుండా చేస్తోంది., గుండెలమట్టూ విపరీతంగా ఐయుత్తేరింది.

"అదేమిటమ్మా, అలా అంటావు! వీళ్ళందరూ నీకన్నయ్యల్లాంటివాళ్ళు. నీ బాగోగులు నాకెంత అవసరమో వాళ్ళకి అంతే గావాలి గదా!"

"ఆదెబ్బ" చాలా గట్టిగా పని చేసింది, స్నేహితులుఅయిదుగురిమీదా. యిదేమిటిలా పెడదారి పడ్తోంది సంభాషణ అనుకున్న రావు కొద్దిగా దారి తప్పించాడు.

"ఏం రాధా! బి. ఏ. పూర్తి చేశాక ఏం చదువుదామనుకుంటున్నావు?"

"నాకుద్యోగం చేయాలనేం లేదండి. పూరికే చదువుకోడానికి వీలయినంతవరకు చదవడం, ఆ తర్వాత యింట్లో కూర్చోడం. అంతకుమించి కోరికలేం లేవు".

"దానికి ఎంతోతెలివితేటలు, చురుకు ఉన్నాయి కాని చదువుకంతం ఎక్కడని! పైగా ఆడపిల్ల ఎవడ్నో ఒకడిని పెళ్ళిచేసుకుని అంతా అతనికే అప్ప జెప్పేదానికి పెద్ద చదువులెందుకు."

"అదేమిటండీ, సమాజ వికాసంకోసం పాటుపడే మీరుకూడా అలాగే అంటారు! స్త్రీవిద్య గురించి మీరెన్ని ఉపన్యాసాలిచ్చారు నాతో కలిసి! స్త్రీ యింటిపనులు చూసుకుంటూ బయటి బాధ్యతలెన్నిటినో భరించగలగాలని మీరూ నేనూ అందరికీ చెప్పాంగద."

"రావుగారూ! కాసేపు ఉపన్యాసాల్లోంచి బయటికిరండి. చదువుకోడానికినాకిష్టం ఉండాలి గదా, మానాన్న చెప్పేస్తున్నా గాని నాఆశయాలంటూ నాకేవో ఉన్నాయి. వాటికోసం నేను అంతగా చదవనక్కరలేదు. నేను నాకేది హాయిగా ఉంటుందో అదే చేస్తానుగాని ఎవో అందరికీ కుదిరింది నన్నూ చెయ్యమంటే ఎలా సాగుతుంది, చెప్పండి!"

"అదే మన సంఘం చేసిన పొరపాటు, స్త్రీ హృదయంలో చుట్టూ పగల్చలేని రాతిగోడలు కట్టేసింది. అందుకనే ఎవరెన్ని పుస్తకాలు వ్రాసినా ఎన్ని ఉపన్యాసాలిచ్చినా, స్త్రీ దేవుడి గదుల్ని, ఆవుపేడ పిడకల్ని, ఆవకాయ జాడీలని దాటి బయటికిరారు...."

"రా, బావా! నీకోసమే ఆగాం!" రాధ రావుని మాట మధ్యలో ఆపి గుమ్మందగ్గరకి వెళ్ళింది. ఆమె వెనకాల తలదించుకుని, ఒక మామూలు పొట్టిపొడుగూకాని 'కుర్రాడు' లోపలికి వచ్చాడు. అతన్ని చూస్తే ఏరకం సదభిప్రాయం కలగడానికి వీలులేకుండా ఉంది. పైగా అతను వీళ్ళని, వీళ్ళ ఆరడుగుల యెత్తు పర్సనాలిటీలని, సిల్కులాల్చీలని, గాబర్డిన్ సూట్లనీ, బంగారు పసిమిని మించే దేహఛ్ఛాయలనిచూసి కొంత అల్పత్వం ఫీలవుతున్నట్టు, అనీజీగా కూర్చున్నాడు, బెదురు చూపులు చూస్తూ. మిత్రులు అయిదుగురూ అతగాడ్ని తమ చూపుల తుపాకి గుండ్లతో పేల్చి పారేశారు.

"మా బావ కెక్కడలేని సిగ్గును. అసలు బయటి వాళ్ళతో ఎలా ఉండాలో తెలీదు! మీరందర్నీ చూస్తే, పాపం బెదిరిపోతున్నాడు. మీరిక్కడే మాట్లాడుకుంటూ ఉండండి. — మేం అట్లా వెళ్ళొస్తాం, యిప్పుడే." అంది రాధ, బావని వెంటబెట్టుకెళ్తూ.

"ఈ అబ్బాయెవడు! మల్లు చొక్కా — గాంధీగారి మార్కు — బయటికి వేసుకొని చెప్పులుకూడా లేకుండా శుద్ధ పకోడీలాగ వచ్చాడు!" అని తమ పరిభాషలో ప్రతిఒక్కడూ అనుకున్నాడు.

"మా చెల్లెలు కొడుకు. మొన్నే బి.ఏ. ఫస్టు క్లాసులో పాసయాడు. వాళ్ళనాన్నేదో ఉద్యోగం చూస్తున్నట్టున్నాడు. ఈయేడే రాధనిచ్చి పెళ్లి చేయాలని స్థిరపర్చాం. మీరందరూ తప్పకుండా రావాలి!"

ఆతర్వాత నేమైందీ, అట్టే వివరించనక్కర్లేదు.

మర్నాడు సాయంకాలం మిత్రపంచకం అయిదుగురూ ఏటిఒడ్డు తోటలో సమావేశమయ్యారు, దిగాలుగా. ఉన్నట్టుండి రావు అన్నాడు.

"ఒరేయ్! మనమెందుకురా ఏడవటం! ఆఫ్టరాల్ దేవుడు ఏం చేసినా మన మంచికేనని, ఉన్నతాదర్శాల ఆ అమ్మాయిని కట్టుకు మనమేం పూరేగుతాం, చెప్పు! రేపు మనం ఏరోటరీ లోనో గవర్నరు లాంటి పదవిని పొంది, బ్రహ్మాండమైన సన్మానం ఏర్పాటుచేస్తే, అందులో మన శ్రీమతిగా యీ అమ్మాయిని తీసుకువెళ్తే ఎంత చిన్నతనం చెప్పు! అంతేలే, ఎవరికేదిమేలో అంతే జరుగుతుంది!"

"అవునురా! నువ్వు చెప్పిందీ రైటే!' అందరూ సమ్మతించారు.

'అయితే యింతటితో మా కోపరేటివ్ లవింగుకి ఫుల్‌స్టాపే కదురా!" అన్నాడు ఆవాది నవ్వుతూ.

ఆమర్నాడు, అందరూ వాళ్ళవాళ్ళ స్థలాలకి వెళ్ళిపోయారు, సమాజ వికాసాన్ని అందుకు సంబంధించిన ఆఫీసర్ని వాళ్ళ ఖర్మానికి వదిలేసి.

★

అడ్రను :

ప్రమదావనం

ఆంధ్రప్రభ వీక్లీ

గాంధీనగర్, విజయవాడ-2